## క్లుప్తంగా

### అగ్రభాగాన నిలుస్తున్న మహిళలు


సన్మానిస్తున్న ఏసీపీ మడత రమేశ్

గోదావరిఖని: అన్నిరంగాల్లో మహిళలు అగ్రభాగాన నిలుస్తున్నారని గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ అన్నారు. గోదావరిఖని వన్‌టౌన్‌లో పనిచేస్తున్న ఎస్‌ఐ సోనియా, ఓబులమ్మ, మహిళా కానిస్టేబుళ్లు జ్యోతి, వెంకటలక్ష్మి, ప్రవల్లిక, రచన, క్రిష్ణవేణిలను శనివారం ఏసీపీ సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు. పోలీసుశాఖలో మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో ముందుకు సాగుతూ ప్రజల్లో పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్సైలు రమేశ్, భూమేశ్, పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### హామీలు అమలు చేయండి


మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్ డిమాండ్ చేశారు. యైటింక్లయిన్‌కాలనీ సీఐటీయూసీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సీపీఐ కమాన్‌పూర్ మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల్లో ఉచిత బస్సు ప్రయాణం తప్ప మిగతా ఐదు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలేదని ఆరోపించారు. మహిళలందరికీ ప్రతీనెల రూ.2500 ఇస్తామని చెప్పి 15 నెలలైనా ఇంత వరకు అమలు చేయలేదన్నారు. పంటలకు సాగు నీరు లేక రైతుల పొలాలు ఎండిపోతున్నాయన్నారు. రైతులకు సాగు నీరు, ప్రజలకు తాగునీరు సమస్య రాకుండా రాష్ట్ర ప్రభుత్వం, వేసవికాలం దృష్ట్యా మంత్రులు, ఎమ్మెల్యేలు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఐ కమాన్‌పూర్ మండల కమిటీ కన్వీనర్ రాజారాత్నం, ఎల్.ప్రకాశ్, బుర్ర తిరుపతి పాల్గొన్నారు.

### గుంతలు పూడ్చివేత


గుంతలు పూడ్చుతున్న బీఆర్ఎస్ నాయకులు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను శనివారం బీఆర్ఎస్ నాయకులు మట్టితో పూడ్చివేశారు. రహదారిపై గుంతలు ఉండడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఎవరూ పట్టించుకోకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు ముందుకువచ్చి మొరంతో వస్తున్న ట్రాక్టర్ల సాయంతో గుంతలు పూడ్చివేయించారు.

### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని శాంతినికేతన్ పాఠశాలలో 2002–2003లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శనివారం సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం వారికి పాఠాలు బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు శంకర్ ప్రసాద్‌రెడ్డి, శశికళ, విజయ్‌కుమార్, కొమురయ్య, కుమార్, సంజీవయ్య, రవీందర్‌రెడ్డి, తిరుపతి, లలిత, ఉమాదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### సుల్తాన్‌పూర్‌లో మహిళా ఆరోగ్య శిబిరం

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో శనివారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ ఆరోగ్యశిబిరంలో 100మంది మహిళలకు వీఐఏ పరీక్షలు నిర్వహించారు. మహిళా ఆరోగ్య వికాస్ కేంద్ర సమన్వయకర్త కె.మాధవి రవీంద్ర బృందంతో వీటీ 108 కరీంనగర్ వావిలాలపల్లి సౌజన్యంతో శిబిరం నిర్వహించారు. కరీంనగర్‌కు చెందిన సీవీఎం ఆసుపత్రి వైద్యులు చాట్ల సునీతశ్రీధర్, డాక్టర్ చేతన, కరీంనగర్ వీటీ 108 వావిలాలపల్లి శాఖ కమిటీ సభ్యులు అశోక్, రవీందర్, పద్మజ, జిల్లా వికాస తరంగిణి అధ్యక్షులు గౌతమ్‌రావు, కార్యదర్శి కిషన్, ట్రెజరర్ వెంకటేశం, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.


జ్యోతినగర్: కేక్ కట్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ పద్మలత


పాలకుర్తి: బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో వేడుకలు


సుల్తానాబాద్‌రూరల్: సన్మానిస్తున్న సీఐ సుబ్బారెడ్డి


సుల్తానాబాద్‌లో వేడుకలు


యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి పాఠశాలలో వేడుకలు

## ఘనంగా మహిళా దినోత్సవం

జిల్లావ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అన్ని రంగాల్లో పనిచేస్తున్న మహిళలను సత్కరించారు. పలువురు మాట్లాడుతూ ప్రతీ మహిళ ఆకాశమే హద్దుగా ఎదగాలన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ముందడుగు వేయాలన్నారు. సావిత్రీబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ మహిళ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కుటుంబ బాధ్యతల్లో విభిన్న పాత్రలు పోషించే మహిళలను ప్రోత్సహించాలన్నారు. – సాక్షి నెట్‌వర్క్


యైటింక్లయిన్‌కాలనీ: మహిళా కానిస్టేబుళ్లకు సన్మానం


పాలకుర్తి: వాయినం ఇస్తున్న మహిళలు


పెద్దపల్లిరూరల్: యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..


గోదావరిఖనిటౌన్: సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు


జూలపల్లి: పెద్దాపూర్‌లో ఏఎన్‌ఎంలకు సన్మానం


ఎలిగేడు మండలం ధూళికట్టలో..


రామగుండం: రైల్వేస్టేషన్ ఆర్యవైశ్య సంఘంలో వేడుకలు


కాల్వశ్రీరాంపూర్‌లో మహిళలకు సన్మానం


ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో..


కమాన్‌పూర్: గుండారంలో మహిళలకు సన్మానం

## వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు


శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియాలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను ఈనెల 9 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 9న ఉదయం 5గంటలకు స్వామివారి మూలవిరాట్లకు పంచామృతాలతో ప్రత్యేక పూజలు ప్రారంభిస్తారు. ఈనెల 14న పూర్ణాహుతి, పుష్కరిణిలో చక్రస్నానం, సాయంత్రం నాకబలి, పుష్పయాగం, ఏకాంత సేవతో ఉత్సవాలు ముగుస్తాయని అర్చకులు వివరించారు. భక్తులు భారీగా తరలివచ్చి వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ అర్చకులు జగన్నాథాచార్యులు కోరారు.

## అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం


క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ సంఘం నాయకులు శనివారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నగునూర్‌లో గుర్తుతెలియని వ్యక్తులు అంబేడ్కర్ విగ్రహాన్ని అవమానించారని వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు ఆరెపల్లి రాహుల్, ఉపాధ్యక్షులు ఆరెపల్లి రాకేశ్, ఆరెపల్లి సరేశ్, దళిత సంఘం నాయకులు తాండ్ర అంజన్న, ఎలగందుల నాంపల్లి, ప్రధాన కార్యదర్శి చిలుముల ప్రదీప్, న్యాతరి మోహన్, ఆరెపల్లి కిషోర్, ఆరెపల్లి ప్రశాంత్, చిలుముల ప్రణయ్ సాయి, దాస్, ఉదయ్ ఉన్నారు.

## ఎన్టీపీసీ అధికారి హత్యపై నిరసన


నిరసన తెలుపుతున్న అధికారులు

జ్యోతినగర్: జార్ఖండ్ రాష్ట్రం హజారి బాగ్‌లోని కట్కదాంగ్ పోలీస్‌స్టేషన్ పరిధి కెరందారి కోల్ మైనింగ్‌లో డీజీఎంగా విధులు నిర్వహిస్తున్న కుమార్ గౌరవ్ హత్యకు నిరసనగా ఎన్టీపీసీ రామగుండం–తెలంగాణ ప్రాజెక్టు అధికారులు పర్మినెంట్ టౌన్‌షిప్‌తో పాటు ప్లాంటులో శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఉదయం విధులకు వెళుతున్న కుమార్ గౌరవ్‌పై గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపి చంపడాన్ని ఖండిస్తున్నామని అధికారులు తెలిపారు. కోల్ మైనింగ్‌లో జరిగిన విషాద సంఘటన హృదయాలను కలిచివేసిందన్నారు. కుమార్ గౌరవ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## సంక్షిప్త వార్తలు

**• రిజర్వేషన్ కల్పించిన చరిత్ర కాంగ్రెస్‌కే సాధ్యం**

మంథని: రాష్ట్ర చరిత్రలో బీసీలకు ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగంలో 42శాతం రిజర్వేషన్ కల్పించడం కాంగ్రెస్‌తోనే సాధ్యమైందని, ఇది చరిత్రాత్మకమని కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికర్ కిషన్ అన్నారు. బడ్జెట్ సమావేశాల్లో ఈ రెండు బిల్లులు చట్టరూపం దాల్చడం, రాష్ట్రంలోని బీసీలకు మాదిగ ఉపకులాలకు ఎంతో సంతోషాన్నిచ్చే అంశమన్నారు.

**• అసత్యపు ఆరోపణలు మానుకోవాలి**

జ్యోతినగర్: రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌పై బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి చేస్తున్న అసత్యపు ఆరోపణలు వెంటనే మానుకోవాలని ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ కార్మిక విభాగం సీనియర్ నాయకుడు ఇనుకొండ నర్సింహారెడ్డి అన్నారు. ఎన్టీపీసీ రామగుండం ఆటోనగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డీసీసీ అధికార ప్రతినిధి వెంగల బాపు, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి రమేశ్, ప్రకాశ్, లక్ష్మయ్య, అభిషేక్ పాల్గొన్నారు.

**• సంఘం అభివృద్ధికి సహకరించాలి**

జ్యోతినగర్: నాయీబ్రాహ్మణ సేవాసంఘం సభ్యులందరూ సంఘం అభివృద్ధికి సహకరించాలని సంఘం రాష్ట్ర మాజీ డైరెక్టర్ కంది చంద్రయ్య సూచించారు. ఎన్టీపీసీ రామగుండంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయీబ్రాహ్మణ సంఘం భవన నిర్మాణం కోసం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌ను సంప్రదించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా సభ్యులందరూ సమష్టిగా పనిచేయాలని కోరారు.

**• సమానత్వం కోసం పోరాడాలి**

యైటింక్లయిన్‌కాలనీ: స్త్రీలకు సామాజిక ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమానత్వం కోసం మహిళలు పోరాటం చేయాలని పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు బుచ్చమ్మ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో వివిధ సెక్షన్లలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్ట్ కార్మికులతో సమావేశం నిర్వహించారు.

**• బియ్యం పట్టివేత**

మంథని: మంథనిలో సత్యసాయి దేవాలయం వద్ద ఆటోలో 20 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం అనుమతి లేకుండా రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు మంథని ఎస్ఐ రమేశ్ తెలిపారు. బియ్యం మహారాష్ట్రలోని సిరివంచకు తరలిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## నియామకం


శ్రీనివాసమూర్తి

పెద్దపల్లిరూరల్: మండలంలోని పెద్దబొంకూర్ గ్రామానికి చెందిన తిరుకొళ్లూర్ శ్రీనివాసమూర్తిని రాష్ట్రీయ హిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు జాపతి రాజేశ్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర అధ్యక్షుడు భూపాల్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## మహిళల భద్రత కోసమే షీటీంలు


అవగాహన కల్పిస్తున్న స్నేహలత

సుల్తానాబాద్‌రూరల్: మహిళల భద్రత కోసమే షీటీంలు పని చేస్తున్నాయని షీటీం మెంబర్ స్నేహలత అన్నారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో శనివారం షీటీం ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో ఉపాధిహామీ మహిళలకు షీటీంపై అవగాహన కల్పించారు. స్నేహలత మాట్లాడుతూ ఎవరైనా వేధింపులకు గురైతే 63039 23700 నంబర్, లేదా హెల్ప్ లైన్ నంబర్ 1930, డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు మౌనిక, సురేశ్, మహిళలు ఉన్నారు.

## హక్కుల కోసం పోరాడాలి


మాట్లాడుతున్న నాయకులు

జ్యోతినగర్: మహిళలపై జరుగుతున్న హింసను, అణచివేతను అరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఓదమ్మ, న్యూడెమోక్రసీ నాయకులు చిలుక శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ రామగుండం పర్మినెంట్ టౌన్‌షిప్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. మహిళలు తమ హక్కుల సాధనకు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు పద్మ, రజిత, రామలక్ష్మి, శ్రీజ, అనిత, స్వామి, బుచ్చయ్య పాల్గొన్నారు.



గోదావరిఖని: స్థానిక సెక్టార్‌-2 పోస్టాఫీస్ వెనకాల గల లైనులో డ్రైనేజీ నీరు లీకేజీ అయ్యి రోడ్డుపై పారుతోంది. 5ఇంచుల సింగరేణి పైపులైనుకు మున్సిపల్ 12ఇంచుల పైపులైన్ డ్రైనేజీ నీటితో అనుసంధానం చేయడంతో నీరుసరిగా వెళ్లక రోడ్డుపైనే పారుతోంది. దీంతో క్వార్టర్లలో ఉంటున్న కార్మిక కుటుంబాలు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. యాజమాన్యం దృష్టిసారించి పైపులైన్ నుంచి డ్రైనేజీ నీరు లీకేజీ కాకుండాఆ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

## సింగరేణి మహిళలకు ఆటల పోటీలు


పోటీల్లో పాల్గొన్న మహిళలు

గోదావరిఖని: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక సీఈఆర్ క్లబ్‌లో సింగరేణి మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉత్సాహంగా ఆటల పోటీల్లో పాల్గొన్నారు. పర్సనల్ డీజీఎం అనిల్‌కుమార్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరేందర్‌రెడ్డి, సేవా కోఆర్డినేటర్ బి.దేవారెడ్డి, కాలనీ, పోతన కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన ఉండాలి


మాట్లాడుతున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: చట్టాలపై మైనింగ్ అధికారులకు అవగాహన కలిగి ఉండాలని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య పేర్కొన్నారు. ఏరియాలోని నిమ్‌లో ఫస్ట్‌క్లాస్ పాసైన 190మంది అభ్యర్థులకు నిర్వహించిన శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి శనివారం హెచ్‌ఆర్‌డీ జీఎం హబీబ్‌హుస్సేన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జీఎం మాట్లాడుతూ పనితీరు మెరుగుపర్చుకుని వినూత్న ఆలోచనలతో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించాలన్నారు. కార్యక్రమంలో ఓసీపీ–3 ప్రాజెక్ట్ అధికారి ఎస్.మధుసూదన్, నిమ్ డీజీఎం హుస్సైనీ, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో ఎదగాలి


స్వప్నరాణి, తదితరులకు సత్కారం

పెద్దపల్లిరూరల్: ప్రస్తుత సమాజంలో ఉన్న పోటీ వాతావరణంలోనూ మహిళలు రాణిస్తూ అన్నిరంగాల్లో ముందున్నారని, ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహాలను సద్వినియోగం చేసుకుంటూ మరింత ఉన్నతంగా ఎదగాలని జిల్లా న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి స్వప్నరాణి ఆకాంక్షించారు. పెద్దపల్లిలోని గాయత్రీ డిగ్రీ, పీజీ కాలేజీలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి స్వప్నరాణితో పాటు పలువురు మహిళలను సత్కరించారు. విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ, ప్రిన్సిపాల్ రవీందర్ ఉన్నారు.